


నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
21-12-2024
పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


## వైసీపీకి విశాఖ డెయిరీ చైర్మన్

# ఆడారి ఆనంద్ రాజీనామా

### చైర్మన్ బాటలో 12 మంది డెయిరీ డైరెక్టర్లు



విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ వైసీపీకి రాజీనామా చేశారు. ఆనంద్ పాటు 12 మంది డెయిరీ డైరెక్టర్లు కూడా ఆ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం డెయిరీలో డైరెక్టర్లతో సమావేశమైన ఆనంద్. రాజీనామా నిర్ణయంతీసుకున్నారు. రాజీనామా పత్రాన్ని వైసీపీ కార్యాల యానికి పంపించారు. వ్యక్తిగత కారాణా లతో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆనంద్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమా లకు దూరంగా ఉన్న ఆనంద్ ఇప్పుడు పార్టీకి రాజీనామా చేశారు. ఆనంద్ పాటు డెయిరీ డైరెక్టర్లు పిళ్ళా రమాకుమారి, ఆడారి జయలక్ష్మి, చిటికెల రాజకుమారి, ఆరంగి రమణబాబు, గేదెల సత్యనారాయణ, కోళ్ల కాటమయ్య, రెడ్డి రామకృష్ణ, శీరంరెడ్డి సూర్య నారాయణ(జి), శరగడం వరాహ వెంకట శంకరరావు, శీరంరెడ్డి సూర్యనారాయణ (కె), సుందరపు ఈశ్వర పరదేశ్ గంగాధర్, దాడి పవన్ కుమార్ వైసీపీకి రాజీనామా చేశారు.

## 23న జరిగే దిశా సమావేశానికి పక్కా నివేదికలతో రావాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

ఈ నెల 23వ తేదీన విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన కలెక్టరేట్ మీటింగు హాలులో జరగబోయే దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ- మానటరింగ్ కమిటీ) సమావేశానికి పక్కా నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం సాయంత్రం సమన్వయ కమిటీ నిర్వహించారు. ఏర్పాట్లు, నివేదికల రూపకల్పన ఇతర అంశాలపై సమీక్షించారు. నిర్ణీత గడువు కంటే ముందుగానే నివేదికలను సమర్పించాలని సూచించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, వాటి మార్గదర్శకాలు, ప్రయోజనాలపై ఆయా విభాగాల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆ రోజు మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో స్థానిక ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన సమావేశం జరగనుందని, సంబంధిత ఏర్పాట్లు చేయాలని జడ్పీ సీఈవోను, ఇతర అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తితో పాటు వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో డోలీలకు స్వస్తి

# అన్ని గ్రామాలకు మెరుగైన రోడ్లు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



విజయనగరం బ్యూరో, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా మన్యంలో డోలీ కష్టాలు తీరలేదన్న విమర్శలు ఎదురవుతున్న వేళ ఇవాళ పార్వతీపురం మన్యం జిల్లాకు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. ప్రతికూల వాతావరణం లోనూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లిన పవన్.. గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. పవన్ రాకతో మన్యంలో సందడి నెలకొంది. విశాఖ నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకు బయలుదేరిన పవన్ కళ్యాణ్ .. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోయినా ప్రయాణం కొనసాగించారు. సాలూరు నియోజ కవర్గం పనసభద్ర పంచాయతీ బాగు జోలకు వెళ్లిన పవన్ అక్కడ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 19 రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేశారు. వీటితో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆ గిరిజన గ్రామాల్లో పరిస్థితులు చూసి పవన్ కల్యాణ్ చలించి పోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గతంలో తాను పోరాట యాత్రలో భాగంగా పాడేరు, అరకు వంటి గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ప్రధానంగా మూడు సమస్యలను గుర్తించానని... అవి రోడ్లు, తాగు నీరు, యువతకు ఉపాధి అని వివరించారు. ఇక్కడికి రావాలని, ఇక్కడ రోడ్లు వేయాలని ఇప్పటిదాకా ఎవరూ ఆలోచించలేదని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం 2020-22 మధ్య వెనుకబడిన జిల్లాల కోసం రూ.670 కోట్లు ఇచ్చింది. ఆ నిధులు వస్తే, గత ప్రభుత్వం హయాంలో లెక్కా పత్రం లేకుండా చేశారు. తనకు అన్యాయం జరిగిందని చెప్పిన బిడ్డ మీ దగ్గర ఓట్లు వేయించుకున్నారు కానీ... గత ఐదేళ్ల పాలనలో మీకు రోడ్డు వేయలేకపోయారు. రుషికొండ ప్యాలెస్ కు రూ.500 కోట్లు ఖర్చు చేశారు కానీ... గిరిజన ప్రాంతం బాగుజోలలో ఒక రోడ్డు వేయలేక పోయారు. ఇప్పటివరకూ ఈ ప్రాంతా నికి రావాలని ఎవరూ ఆలోచించ లేదని, ఇక్కడ 70 ఏళ్లుగా రోడ్లు లేవని సీఎం చంద్రబా బుకు చెప్పినట్లు పవన్ తెలిపారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ రోడ్లు వేయలేదని, కానీ తాము వచ్చిన ఐదు నెలల్లోనే డబ్బుల్లేకపోయినా రోడ్లు వేయాలని ముందుకొచ్చినట్లు పవన్ వెల్లడించారు. గిరిజనుల కోసం ఎండ నక, వాననక పనిచేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పవన్ తెలిపారు. ఇక ప్రతి మిగతా 2లో



## తుఫాను వర్షాల నేపథ్యంలో

# మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పండిన వరి పంట నష్టపోకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సంబధిత అధికారులకి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవ నాలు, నీటిపారుదల శాఖ, గృహ నిర్మాణ శాఖ, గ్రామీణ అభివృధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ తదితర శాఖల అధికారులతో మరియు అన్ని మండలాల ఎం.పి.డి.ఓ.ల తో వీడియో కన్ఫరన్స్ మిగతా 2లో

## పండిన వరి పంట నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పండిన వరి పంట నష్టపోకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు చేపట్టామన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం సేకరణ లో కొంతవరకు జాప్యత ఎదురవుతున్నాయని. రైతులు ఎటువంటి భయాందోళన చెందనవసరం లేదని కలెక్టర్ అభయ మిచ్చారు.. తడిసి ముద్దయిన.. రంగు మారిన ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. పొలాల్లో ఉన్న వరి పంట





సురక్షితంగా ఉండేందుకు తార్పాన్స్ సరఫరా చేస్తున్నామని. అవసరమైన రైతులు సంబంధిత మండల రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. నిన్నటికి జిల్లాలో 16.5 మిల్లీ మీటర్లు వర్షం నమోదు అయిందని ఈ రోజు జిల్లా అంతటా గత రాత్రి నుండి ఎడతెరువు లేకుండా వర్షం కురుస్తుందన్నారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస,నరసన్నపేట నియోజక వర్గాల పరిధిలో కొంతవరకు వరికోతలు చేసిన ధాన్యం పొలాల్లో ఉందని ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో రైతులు పండించే ధాన్యాన్ని వరి కుప్పల రూపంలో పొలాల్లో సురక్షితంగా వుంచుకున్నారన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని రైతులకు కొంత వరకు ఇబ్బందులు ఉన్నాయని అట్లాంటి వారి కొరకు జలవనరుల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చామని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు. తుఫాన్ ప్రభావం మిగతా 2లో

## సీఎం చంద్రబాబును కలిసిన

# ఉత్తమ పంచాయతీ అవార్డులు పొందిన సర్పంచులు




అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:

భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం - 2024) పొందిన సర్పంచులు, అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి తెలిపారు. గురువారం సాయంత్రం అమరావతి సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి కార్యాలయం లో హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో అధికారులు, అవార్డులు పొందిన గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లు ముఖ్యమంత్రి ని కలిసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి అధికారులను, సర్పంచ్ లను అభినందిస్తూ గ్రామీణాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలుచేసి గ్రామ పంచాయతీ లను అబివృద్ధి చేయాలని తెలిపారన్నారు. ఈ కార్యక్రమం లో నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ రెడ్డి వరహాలుబాబు, అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ యాదగిరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ప్రాంతాల్లో డోలీలకు స్వస్తి

(మొదటి పేజీ తరువాయి)



రెండు నెలలకు ఓసా రి పార్వతీపురం మన్యం జిల్లాలో పర్య టిస్తానని పవన్ కళ్యాణ్ మాటిచ్చారు. ప్రతి రెండు నెలలకు ఓ సారి మూడు రోజుల పాటు ఇక్కడ పర్యటిస్తానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. కిలోమీటర్ నడిస్తే కానీ.. మీ సమస్యలు తెలియవనే ఉద్దేశంతో కలెక్టర్ వర్షం పడుతోందని చెప్పినా కూడా వినకుండా నడుచు కుంటూ వచ్చానని పవన్ కళ్యాణ్ అన్నారు. డోలీలో గర్భిణిని మోసుకుంటూ తీసుకురావ డానికి ఈ ప్రాంత వాసులు ఎంత ఇబ్బంది పడతారనేదీ తెలియాలంటే తాను కూడా నడవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పా రు. ప్రజల కష్టాలు తీర్చమని కోరి తిరు మల కొండ ఎక్కానని.. ఇప్పుడు మన కష్టాలు తీరాలని కొండ ఎక్కానని పవన్ కళ్యాణ్ అన్నారు. విజయనగరం, మన్యం జిల్లాలలో 20కి పైగా జలపాతా లు ఉన్నాయన్న పవన్ కళ్యాణ్.. ఇంత అద్భుతమైన ప్రకృతి సౌందర్యం ఉన్న చోట పర్యాటకాన్ని అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉందన్నారు. తాను అధి కారం రాక ముందు ప్రజల్లోనే ఉన్నానన్న పవన్ కళ్యాణ్.. అధికారం వచ్చాక కూడా ప్రజల కోసమే పని చేస్తున్నట్లు చెప్పారు. మన్యం జిల్లాలో టూరిజానికి మంచి అవకాశాలు ఉన్నా యన్న డిప్యూటీ సీఎం.. టూరిజం ద్వా రా ఇక్కడి యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామ న్నారు. 2017లో తాము అధికారంలోకి వస్తే రోడ్లు నిర్మిస్తామని మాట ఇచ్చానని.. ఆ మాటపైనే నిలబడ్డానని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈరోజు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం తరుపున మరో మాట ఇస్తున్నానని.. ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. 19 పంచాయితీలకు సంబంధించిన రోడ్ల కోసం 40 కోట్ల రూపాయలు మంజూరు చేశామని.. సంవత్సరంలో 350 కొట్ల రూపాయల చొప్పున ప్రతీ గ్రామం అనుసంధానం అయ్యేలాగా చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

## తుఫాను వర్షాల నేపథ్యంలో..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖలవారీగా నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలనన్నారు. అన్ని శాఖల అధికారులకు వచ్చే సమావేశానికి పూర్తిచేయాల్సిన లక్ష్యాలను నిర్దేశించవల సినదిగా జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. లక్ష్యాలు పూర్తిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలో జరిగే అన్ని అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికా రులు పర్యవేక్షించాలని, పూర్తిచేయుటకు భాద్యత తీసుకో వాలని తెలిపారు. పంచాయితీలు పల్లె పండుగ వారిత్సవాల సందర్భంగా సి సి, బి టి రోడ్లు మరమ్మతులకు సంబంధిం చిన బిల్లులు బుధవారం సాయంనికి సమర్పిం చాలని ఆమె తెలిపారు. ఉపాధి హామీ పధకం పనులకు సంబంధించి 100 రోజులు పని కల్పించే లక్ష్యంతో ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని, ఇంటి నిర్మాణానికి తొంబై పనిదినాలు లక్ష్యం కూడా పూర్తిచే యాలని, ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నాటికి లక్ష గృహాలు పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయిం చారని, డిశంబరు 31నాటికి శతశాతం పూర్తిచేయాలని, అందుకు ప్రణాళిక ప్రకారం ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపా రు. జిల్లాలో ఎక్కడ కుడా డయేరియా ప్రభాలా కుండా ఎంపిడిఓలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోని క్లోరినేషన్, శానిటేషన్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్, డ్రైనేజీ క్లీనింగ్ ఎప్పటికి అప్పుడు పనులు చెప్పట్టాలని, ప్రతి రోజు ఉదయం 8 గంటల లోపు శానిటేషన్ పని పూర్తి చేసేలా బాధ్యత తీసు కోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ సమీక్షా సమావే శంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సి.పి.ఒ.) జి.రా మారావు, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు, జిల్లా అబ్కారి శాఖ అధికారి బి సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలాజీ, జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ పి జయంతి, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మోహనరావు రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర సిహెచ్.ఎస్. ఆర్.ఎన్. వి. రమేష్, డుమా ప్రోజెక్టు డైరెక్టరు ఆర్. పూర్ణిమాదేవి, మండల అభివృద్ధి అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పండిన వరి పంట నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు

(మొదటి పేజీ తరువాయి)

వల్ల శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని దీని కొరకు జాయింట్ కలెక్టర్ సారధ్యంలో ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 70 శాతం వరి కోతలు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయటమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు.

## రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించండి

### నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

పోలాకి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

రహదారుల అభివృద్ధిపై పంచాయితీరాజ్ అధికారులు దృష్టి సాధించాలని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ పంచాయతీల అభివృద్ధికి గాను నిధులను మంజూరు చేసిందని శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి తెలిపారు. శుక్రవారం పోలాకి మండలం కత్తిరివా నిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నరసన్నపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలాకి నరసన్నపేట జలుమూరు సారవకోట మండలాలలో రహదారుల అభివృద్ధిపై దృష్టి సాధించా లన్నారు. డిఈ సత్యనారాయణ,ఏఈలు మోహన్ ,బగ్గు నర్సింగరావు ,కె. శ్రీధరరావు పాల్గొన్నారు.




## వర్షాలకు రైస్ మిల్లును తనిఖీ చేసిన తహాశీల్దార్



తెర్లాం, డిసెంబరు 20, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని ఆమిటి వేంకటేశ్వర రైస్ మిల్లును తహసీల్దార్ హేమంత్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ బిల్లు లు చెల్లింపులు తో పాటు ధాన్యం వర్షాలకు దెబ్బతిన్న యా..! భద్రంగా ఉన్నాయి అని ఆరా తీశారు. తుఫాన్ వర్షాలకు ధాన్యం బస్తాలు తడిసిపోకుండా భద్రతా గా ఉన్నాయా అన్నవిషయాలపై దృష్టి సారించారు. మరోరెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ధాన్యం భద్రత పర్చుకోవాలని మిల్లు యజమాని కు సూచించారు. అలాగే పలు గ్రామాల లో ఉన్న రైస్ మిల్లుల ను పలు రకాల పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. తుఫాన్ వర్షాలకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు ఉన్నారు.

## టిడిపి సభ్యత్వం కుటుంబానికి ఆర్థిక స్వావలంబన





మెలియాపుట్టి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

మెలియాపుట్టి మండల కేంద్రంలో మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనలు మేరకు మెలియాపుట్టి మండలములో ముమ్మురముగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కలుగు ప్రయోజనాలు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేస్తున్నామన్నారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వం పొందిన ప్రతీ వ్యక్తికి వారి కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కలుగుతుందని తెలిపారు. కేవలం 100/- సభ్యత్వ రుసుము తో 5లక్షల ప్రమాద భీమా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షురాలు అనపాన రాజరత్నం. దుక్క శంకర్ రెడ్డి, నందేసు, చిన్న, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలు ప్రక్షాళన..



కోటబొమ్మాళి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

టెక్కలి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రక్షాళన చేయుటకు విడతల వారికి చర్యలు చేపడతామని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బారులో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాలనుంచి వచ్చిన ప్రజలు నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకొని సంబందిత అధికారులతో మాట్లాడి అక్కడకక్కడే పలు సమస్యలు పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో గ్రామాలు అభివృద్ధి శున్యమని, అలాగే ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని దీనిపై ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నిరుద్యోగులకు త్వరలో ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా సమస్యలకు సంబందించిన అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో సమస్యలు ఉంటే విడతల వారీగా పరిష్కరిస్తానని కార్యకర్తలకు సూచించారు. కాగా ఇటీవల జిల్లా రైస్‌మిల్లర్లు అద్యక్షుడుగా బాద్యతలు స్వీకరించిన మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ మంత్రి అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. వీరికి అచ్చెన్నాయుడు దుస్సాలవతో సన్మానించారు. టీడీపీ నాయకులు కింజరాపు హరివరప్రసాద్, తర్రరామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా నీటి సంఘాలు పనిచేయాలి

### - మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

జిల్లాలో కొత్తగా ఎన్నికైన నీటి సంఘాలు బాధ్యతాయుతంగా పని చేయాలని, చెరువులు, కాలువలు అభివృద్ధి చేపట్టే విధంగా కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ఆయన శుక్రవారం పలాస, టెక్కలి, కోటబొమ్మాళి, పోలాకి మండలాలకు చెందిన నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు, టీసీలకు అభినంధనలు తెలియజేశారు. అభివృద్ధికి అవసరమైన నిధులను తాను సమకూర్చుతానని రైతులకు ఎప్పుడు, ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిత్యం సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వీరికి అచ్చెన్నాయుడు దుస్సాలవతో సన్మానించారు. టీడీపీ నాయకులు కింజరాపు హరివరప్రసాద్, తర్రరామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీనుకు రూ. 10వేలు వితరణ



కోటబొమ్మాళి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

స్థానిక ఎన్టీఆర్ భవన్ అవరణలో పేదల అకలితీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్నక్యాంటీనుకు కొత్తగా ఎన్నికైన నీటి సంఘం ఉపాధ్యాక్షుడు సంతబొమ్మాళికి చెందిన అల్లు రమేష్‌కుమార్ రూ. 10వేలు వితరణగా అందజేశారు. ఈ మొత్తాన్ని శుక్రవారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడుకు అందజేశారు. తన కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ఈ మొత్తాన్ని అందజేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కింజరాపు హరివరప్రసాద్, తర్రరామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతకూ, నమ్మకానికీ చిరునామా సీఎంఆర్

- వస్త్ర వ్యాపారంలో రాజీ పడని సంస్థ సీఎంఆర్
- అట్టహాసంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభించిన : మంత్రి అచ్చెన్నాయుడు
- విభిన్న, అధునాతన వస్త్ర, ఆభరణాలకు నిలయం సీఎంఆర్ :శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్
- వస్త్ర ప్రపంచంలో రారాజు సీఎంఆర్ :సినీనటి శ్రీలీల



శ్రీకాకుళం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

నాణ్యతకూ, నమ్మకానికీ చిరునామా సీఎం ఆర్ షాపింగ్ మాల్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నగరంలోని జీటీరోడ్డులో సీఎంఆర్ వస్త్ర, బంగారు ఆభరణాల షాపింగ్ మాల్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరికొత్త డిజైన్లతో మార్కెట్లోకి సీఎంఆర్ సంస్థ ఈ క్రిస్మస్, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సిక్కోలు ప్రజలను పలకరించేందుకు వస్తోందన్నారు. జిల్లా ప్రజలంతా ఇకపై వస్త్రాల కొనుగోలుకు విభిన్న సంస్కృతులకు అద్దంపట్టే విధంగా ఆధునిక శైలికి, అభిరుచికి అనుగుణంగా నిలిచే అన్ని రకాల వెరైటీలు అందుబాటులో ఉంచామని తెలిపారు. వస్త్రాభరణాల కొనుగోలుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే అవన్నీ లభ్యం కానున్నాయని అన్నారు. జిల్లా కేంద్రంలో పలువురికి ఉపాధి ఇస్తూ షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం ఆనందదాయకం అని అన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ మహిళలకు ఆకట్టుకునే విధంగా వివిధ రకాల డిజైన్లతో చీరలు, చుడిదార్ వంటి వస్త్రాలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. ఇటువంటి పేరున్న సంస్థలు జిల్లాకు రావడం శుభ పరిణామం అని వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడి సృష్టికర్తగా నిలిచిపోవాలని చెబుతూ శుభాకాంక్షలు అందించారు. ఇటువంటి దిగ్గజ కార్పొరేట్ సంస్థల రాకతో జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని అన్నారు. అన్ని రకాల బ్రాండ్లు ఇక్కడే లభిస్తున్నాయని నిర్వాహకులు ఆయనకు తెలిపారు. రానున్న సంక్రాంతి, క్రిస్మస్ పండగల వేళ ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని నిర్వాహకులు ఆయనకు వివరించారు. అన్ని వర్గాల నమ్మకాన్నీ నిలబెట్టుకుంటూ అగ్రశ్రేణి సంస్థగా నిలదొక్కుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

**ప్రసాద్ నిధులతో అరసవల్లి అభివృద్ధి**

శ్రీకాకుళం నగరం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సుందర శ్రీకాకుళం నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం ద్వారా అరసవల్లి అభివృద్ధికి రూ. 100 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. టూరిజం అభివృద్ధి, అరసవల్లి దేవస్థానం రూ.100 కోట్ల తో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో అధునాతన హెటల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. టూరిజం అభివృద్ధి చేస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం అంటుందని, అందుకూ అవసరమైన ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కింజరాపు హరివర ప్రసాద్, సీఎంఆర్ అదినేత రమణ, తదితరులు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి నేత్ర పరీక్షలు



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఛైర్మన్ వారి ఆదేశాలమేరకు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా కురుపాం, గుమ్మలక్ష్మిపురం మండలాల పరిధిలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో గత రెండు నెలలుగా నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం లలో చేసిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం (కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా కార్పోరేట్ కంటి ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయించినట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య విభాగం అధిపతి జే. నగేష్ రెడ్డి తెలిపారు. రోగులందరికీ నేత్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి పదిహేను రోజులతరువాత శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫాలోఅప్ కంటి పరీక్షలు నిర్వహించామని ఆయన తెలిపారు.శస్త్ర చికిత్సలు చేయించు కున్నవారికి నేత్ర పరీక్షలు అనంతరం మందులు పంపిణీ చేసి పలు సూచనలు,జాగ్రతలు వివరించామన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పేద కంటి రోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఆరోగ్యమిత్ర సురేష్ మరియు ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

## 'సంకల్పం' ద్వారా మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

పాతపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్



పాతపట్నం ఎస్ఐ ఐ.బి లావణ్య బి. సి హాస్టల్ లో విద్యార్థులకు సంకల్పం కార్యక్రమం లో భాగంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వలన కలిగే నష్టాలను గూర్చి అవగాహన కల్పించారు. అదే విధంగా ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళ ల భద్రతా, తదితర వాటిపై అవగాహన కల్పించి విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి భవిషత్తు లో మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని ఎస్ఐ బి. లావణ్య విద్యార్థులకు తెలియచేసారు.



## చిన్న గుజ్జువాడలో మాజీ ఎంపీటీసీ విగ్రహావిష్కరణ..



పాతపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

సారవకోట మండలం చిన్నగుజ్జువాడ గ్రామంలో మాజీ ఎంపీటీసీ కొండాల దేవేంద్ర రావు విగ్రహంను శుక్రవారం గ్రామస్థులు ఆవిష్కరించారు. సెగ్మెంట్ ఎంపిటీసీగా, గ్రామ పెద్దగా ఉన్న దేవేంద్రరావు గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మీద ఉన్న గౌరవంతో స్థానికులు ఇసై జనార్దనరావు, కొండాల బాబురావు (ప్రెసిడెంట్), కొండాల గణేష్ వాళ్ళ తమ్ముడు, విగ్రహం-రూపకర్త, శిల్పి, ఆర్టిస్ట్ ఉమ, తదితరులు విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.

# నెల్లిమర్లలో 11 డీలర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నెల్లిమర్ల, డిసెంబరు 20, మేజర్ న్యూస్: నెల్లిమర్ల నగరపంచాయతీ, మండల పరిధిలో 11 చౌకధరల దుకాణాల డీలర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిఎస్ డిటి శంకరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపంచాయతీ పరిధి జరజాపుపేట సముద్రపు వీధి, మొండి వీధి, ఎస్సీ కాలనీలో డీలర్ల పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అలాగే రూరల్ మండల పరిధిలో పెద బూరాడపేట, పెద బూరాడపేట-2, మొయిద విజయరాంపురం-2(నారాయణ పట్నం), బొప్పడాం-2( బుచ్చన్న పేట), ఎటి అగ్రహారం, అలుగోలు ఎస్సీ కాలనీ, సతివాడ చౌకధరల దుకాణాలకు డీలర్ల పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 26 తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డీలర్ల పోస్టులకు దరఖాస్తు చేయుగోరు అభ్యర్థులు ఇంటర్ ఉత్తీర్ణత సాధించి, స్థానికులై ఉండాలని చెప్పారు. జనవరి 5న పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

# వర్షాలు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**మండల విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనివాసనాయుడు వెల్లడి**

**కరెంటు స్విచ్ బోర్డులను తడిచేతులతో ఆన్ చేయవద్దు**

**తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా విద్యుత్ శాఖ...ఏఈ శ్రీనివాసనాయుడు**

గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: బంగాళాఖా తంలో ఏర్పడిన తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు ఇంట్లో ఉన్న విద్యుత్ స్విచ్ బోర్డులను తడిచేతు లతో



వెయ్యడం, ఆపడం, చేయ వద్దని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనివాస నాయుడు వెల్లడించారు. మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇంట్లో చిన్నపిల్లలు కరెంటు వస్తువులు తాకకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇంటి లో వైర్లు తెగిన లేదా జాయింట్లు తెగినట్లయితే తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాల్సి ఉందని తెలిపారు. తడిసిన విద్యుత్ మీటర్లను ఎటు వంటి పరిస్థితుల్లో ముట్టుకోవద్దని చెప్పారు. ఇంటి పరిసరాలలో, విద్యుత్తు స్తంభాలు చెట్లు మీద పడినట్లయితే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రజలు తీసు కోవలసిన జాగ్రత్తలపై ఇప్పటికే గ్రామస్థాయి విద్యుత్ శాఖ సిబ్బందికి తగు సూచనలు సలహాలను అంద జేశామని ఏఈ శ్రీనివాసనాయుడు తెలిపారు.

# అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను అమిత్ షా ఉపసంహరించుకోవాలి

నెల్లిమర్ల, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: పార్లమెంట్ లో అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గంటా సత్యనారాయణ(సతీష్) ధ్వజమెత్తారు. నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచ దేశాలు కొనియాడుతున్న అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో అమిత్ షా మాట్లాడటం అమాను షమని చెప్పారు. ఇతర దేశాల యూనివర్సిటీల్లో సైతం ఆయన విగ్రహాన్ని పెట్టి, దేవుడిలా భావిస్తు న్నారన్నారు. అటువంటి అంబేద్కర్ ను అవమానించేలా అమిత్ షా మాట్లాడటం భావ్యం కాదన్నారు.



వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ తరుపున ఆందోళన చేస్తామని సత్యనారాయణ హెచ్చరించారు.

# ప్రతి శనివారం మండల కేంద్రంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కార వేదిక

**తహసీల్దార్ వెంకటరమణ**

రావికమతం డిసెంబర్ 20 మేజర్ న్యూస్: ఇకపై ప్రతి శనివారం మండల కేంద్రంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కార వేదిక నిర్వహిం చనున్నామని తాసిల్దార్ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖర్ల తో



మాట్లాడుతూ మండలానికి చెందిన వివిధ ప్రభుత్వ శాఖల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారం కానివి జిల్లా కలెక్టర్ ఎంపిక చేస్తారన్నారు జిల్లా ప్రజా పరిష్కార వేదికలో నమోదయి ఉన్న సమస్యలను మాత్రమే ఎంపిక చేసి ఇక్కడికి పంపుతారని తెలిపారు . వీటికి సంబంధించిన ఫిర్యాదుదారులకు నోటీసులు జారీచేసి తాసిల్దార్ కార్యాలయంలో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తనతోపాటు, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్ ల తో కూడిన కమిటీ చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈనెల 21 శనివారం పరిష్కరించాల్సిన సమస్యలు ఇప్పటికే తమ కార్యాలయానికి చేరుకున్నాయని ఆయన చెప్పారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను

# మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలి

**సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ**




విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : రాజ్యసభ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్త్ రఫ్ చేసి, జాతికి బేషరతుగా మోడీ, అమిత్షాలు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం డి. ఎన్. ఆర్ అమర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఒమ్మి రమణ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన మోడీ సర్కార్ ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు కంపెనీల చేతుల్లో పెట్టి, సంపదను అంబానీ ఆదానిలకు దోచిపెడుతూ ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో, భావం పేరుతో, భాష పేరుతో, దేవుని పేరుతో, దేశభక్తి పేరుతో తినే తిండి పైన, కట్టుకునే బట్టపై ఆంక్షలు విదేస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొట్టి ఒక ప్రణాళికాబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలపై హింసను ప్రేరేపిస్తున్నదన్నారు. స్వతంత్ర సంస్థలైన సిబిఐ , ఈడి, ఎన్నికల కమిషన్ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చలాయిస్తూ ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధంగా నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. నిన్నటి వరకు రాజ్యాంగం కంటే సనాతన ధర్మమే గొప్పది అనే దుష్ప్రచారానికి సంఘ పరివార్ ను మోడీ ప్రభుత్వం ఉసిగొల్పుతోందన్నారు. ఒకవైపు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ అధికారాన్ని చలాయిస్తున్న భారతీయ జనతా పార్టీ భారత జాతి ముద్దుబిడ్డ, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను తలుచుకుంటే ఏమొస్తుంది అంటూ అవాకులు చెవాకులు పేల్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాటల వెనుక ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండా దాగి ఉన్నదన్నారు. మనసు నిండా మనువాదాన్ని నింపుకొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించే బిజెపి నేతలకు రాజ్యాంగబద్ద పదవుల్లో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. దేవుడు దైవం కలవారల సృష్టినని మనుషులంతా ఒకటేనని మను ధర్మ శాస్త్రాన్ని మంటల్లో తగలబెట్టి బుద్ధిజాన్ని స్వీకరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను అమిత్ షా లాంటి ఆర్థిక నేరగాళ్లు ఆపలేరని అన్నారు

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆదాని గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాల అశ్రిత పక్షపాత ధోరణిని, అవినీతి తప్పిదాలు క్రోనీ కాపీట లిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణ హామీలు అమలు చేయాలని, ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు స్థలం ఇవ్వాలని డిమాండ్ల సాధన కోసం సిపిఐ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. భారతగడ్డ పై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిసెంబర్ 26 నాటికి వందేళ్ళు పూర్తి చేసుకుంటున్న తరుణంలో జిల్లా వ్యాపితంగా అన్ని శాఖల్లో సిపిఐ జెండాలు ఎగుర వేసి సభలు, ర్యాలీలు నిర్వహించి ఘనంగా నిర్వహించాలనీ పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు ఉన్నారు.

## బొడ్డవర చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టి,

# గంజాయి పట్టుకున్న ఎన్. కోట పోలీసులు

విజయనగరం క్రైం , మేజర్ న్యూస్ :విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలోని బొడ్డవర చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టి, పక్కా సమాచారంతో 117.100 కిలోల గంజాయిని, బొలేరో వాహనంలో అక్రమ రవాణకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్.కోట పోలీసులు అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరాలను వెల్లడించారు.వివరాల్లోకి వెళ్ళితే.. ఎస్.కోట పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎస్.కోట సిఐ వి.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది డిసెంబరు 19న బొడ్డవర చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, ఒడిస్సా రాష్ట్రం నుండి ఇద్దరు వ్యక్తులు కేఎల్ 48జె 5309 బొలేరో వాహనంలో గంజాయిని కేరళ రాష్ట్రంకు తరలిస్తూ



పట్టుబడారన్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను విచారణ చేయగా కేరళ రాష్ట్రంకు చెందిన రామ్ అనే వ్యక్తి ఆదేశాలతో నిందితులు ముందుగా అరకు వచ్చి, అక్కడ వేరే వ్యక్తుల సహకారంతో ఒడిస్సా రాష్ట్రంకు వెళ్ళి, 117.100 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, ఎవ్వరికీ అనుమానం రాకుండా వాహనం వెనుక భాగంను ఒక అరగా మార్పు చేసి, దానిలో గంజాయిని డంప్ చేసి, కేరళ రాష్ట్రంకు తరలిస్తుండగా పట్టుబడ్డారన్నారు. నిందితులు ఎ-2, ఎ-3 ఇరువురు కేరళ రాష్ట్రం త్రిశ్సూర్ జిల్లా చెర్పుకు చెందిన (ఎ-2) అన్సర్ పి.ఎ. అలియాస్ పడిక్కవిట్టి అన్సర్ (36 సం.లు) (ఎ-3) ఫిరోస్ కే.కే. (28 సం.లు) గా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుండి 117.100 కిలోల గంజాయి, బొలేరో వాహనం, రెండు మొబైల్ ఫోన్లు, రూ.10,310/-ల నగదు సీజ్ చేసామన్నారు. పట్టుబడిన 117.100 కిలోల గంజాయి విలువ రూ. 5,85,500/-లు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో ఈ కేసుతో కేరళ రాష్ట్రంకు చెందిన రామ్తో సహా మరో ఇద్దరికి సంబంధం ఉన్నట్లుగా గుర్తించామని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు చెక్ పోస్టులు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్న కారణంగా ఇటీవల గంజాయి పట్టుకోగలుగుతున్నామని, చెక్ పోస్టుల్లో సిబ్బంది పని తీరు బాగుందన్నారు. గంజాయి పట్టుకోవడంలో సమర్ధవంతంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ మీడియా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్. కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**ఆర్డబ్ల్యూఎస్ జె ఈ గోపి గౌరీశంకర్రావు**

**మంచినీటి పథకాల్లో పూర్తిస్థాయిలో త్రాగునీరు నిల్వ**

**గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి**

గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: తుఫాన్ ప్రభావం కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లోని మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఉన్నతాధి కారుల ఆదేశాలు మేరకు రక్షిత మంచి నీటి పథకాల్లో త్రాగునీరు నిల్వ చేయడం జరిగిందని మండల గ్రామీణ నీటిపారుదల శాఖ విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపి గౌరీశంకర్రావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో త్రాగునీరు, పారి శుధ్యంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు



తుఫాను కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలు గురించి వివరించారు. అనంతరం ఏ ఈ గౌరీశంకర్రావు మాట్లా డుతూ ముందుగా ఆయా గ్రామాల్లోని రక్షిత మంచి నీటి పథకాల్లో క్లోరినేషన్ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం రక్షితమంచి నీటి పథకాల్లో పూర్తి స్థాయిలో త్రాగునీరు నిల్వ చేయాలని వెల్లడించారు. తుఫాన్ కారణంగా ఆయా గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేలా ముందు జాగ్రత్తలు తీసు కోవడం జరిగిందని ఏఈ గౌరీశంక ర్రావు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు




నెల్లిమర్ల, డిసెంబరు 20, మేజర్ న్యూస్: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సుదర్శనరావు సూచించారు. నెల్లిమర్ల మండలంలోని సారిపల్లిలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో గ్రామస్తులు నుంచి తహశీల్దార్ సుదర్శనరావు వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో స్వీకరించిన వినతులను గడువులోగా అర్జీలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ రాజు, ఆర్ఐ వేణుగోపాల్, మండల సర్వేయర్ దివ్య మానస విఆర్ఓ ఎం. లక్ష్మి, పంచాయతీ కార్మదర్శి సత్యం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నేడు సెంచూరియన్ స్నాతకోత్సవం

**-215 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం**

**-ఐదుగురికి పి హెచ్ డి అందజేయనున్న యాజమాన్యం**

**-హాజరు కానున్న నయంతా యూనివర్సిటీ సీఈఓ**

నెల్లిమర్ల, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: సెంచూరియన్ యూనివర్సిటీ 4వ స్నాతకోత్సవం శనివారం నాడు నిర్వహించనున్నట్లు ఆ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ జీఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి వెల్లడించారు. యూనివర్సిటీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్నాతకోత్సవంలో ఇంజనీరింగ్, బీబీఏ తదితర కోర్సులు పూర్తిచేసిన 210 మంది గ్రాడ్యుయేట్లకు, పి హెచ్ డి పూర్తిచేసిన ఐదుగురికి పట్టాలు ప్రదానం చేస్తామన్నారు. అలాగే 16 మంది మెరిట్ విద్యార్థులకు బంగారు పతకాలు, మరో ఎనిమిది మందికి రూ 10 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. స్నాతకోత్సవానికి నయంతా యూనివర్సిటీ సీఈఓ రంజన్ బెనర్జీ హాజరవుతారని తెలిపారు. 2017వ సంవత్సరంలో యూనివర్సిటీ ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికే మూడు బ్యాచ్ లు రిలీవ్ అయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో సెంచూరియన్ మూడవ స్థానంలో



ఉన్నట్లు తెలిపారు. స్కిల్స్ యూనివర్సిటీగా మంచి పేరు వచ్చినట్లు చెప్పారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఆన్లైన్ ద్వారా తరగతులు నిర్వహించామన్నారు.

ఈ ఏడాది నుంచి అగ్రికల్చర్ బీఎస్సీ కోర్సు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. సెంచూరియన్ ను 2030 నాటికి రాష్ట్రంలోనే టాప్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలన్నది యాజమాన్యం లక్ష్యమని ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ ఉద్ఘాటించారు. సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఐ క్యూ ఏ సీ హెడ్ ప్రొఫెసర్ ఎం ఎల్ ఎన్ ఆచార్యులు పాల్గొన్నారు.

# రక్షిత మంచినీటి పథకాల్లో క్లోరినేషన్ చేయించాలి

**ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి**

**పంచాయతీల్లో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాలి**

**మంచినీటి పథకాల్లో త్రాగునీరు నిల్వ ఉంచాలి... ఎంపీడీవో పైడితల్లి**

గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: బంగాళాఖా తంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామపంచా యతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయ తీల్లో పారిశుధ్యం మెరుగుపరచ డంతో పాటు మంచి నీటి పథకా లలో క్లోరినేషన్ చేయించాలని గ్రామపం చాయతీ కార్యదర్శు లకు సూచించారు. రక్షిత



మంచినీటి పథకాల్లో పూర్తి స్థాయిలో త్రాగునీరు నిల్వచేసి ఉంచాలన్నారు. రక్షిత మంచినీటి పథకాలు, మంచి నీటి బోరుబావుల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. అదేవిధంగా రక్షిత మంచినీటి పథకాల పరిసరాలతో పాటు, మంచినీటి బోరుబావులు సమీ పంలో బ్లీచింగ్ వేయించాలని పేర్కొ న్నారు.

# ఉత్తరాంధ్ర అన్నదాతను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి: భీశెట్టి బాబ్జి

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : అల్పపీడనం, ఊహించని తుఫాన్లు ఉత్తరాంధ్ర లోని అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని,నెల రోజుల తేడాలో మూడు సార్లు తుఫాను ఈదురుగాలుల వల్ల ధాన్యం రైతు తీవ్రంగా నష్టపోయాడని రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల కుటుంబాలను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల్లో ధాన్యం పండించిన రైతులు భారీ వర్షాలు కారణంగా కోత కోసిన వరిపంట కుప్పలు తమ కళ్లముందే తడిసిపోవడం, జిల్లాల్లో రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం ట్రాక్టర్లు సైతం రోడ్డుపైనే నిలిచిపోవడంతో రైతు విలవిల్లాడిపోతున్నదని వారి పరిస్థితి వర్ణనాతీతం గా ఉందని భీశెట్టి ఆవేదన వ్యక్తంచేశారు, కురుస్తున్న వర్షాలు రైతుల పాలిట శాపంగా మారిందని,ఉత్తరాంధ్ర లో దాదాపు 80 శాతం వరికోతలు పూర్తిఅయ్యి వరికుప్పలు పొలాల్లో ఉండిపోయాయని,తడిచిన ప్రతి గింజా ప్రభుత్వం రైతు పొలం వద్దే కొనుగోలు చేసే పద్ధతిని తీసుకురావాలని డిమాండ్ చేశారు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఒక ప్రత్యేక బృందాన్ని ప్రతి జిల్లా కి పంపి తడిచిన ప్రతి ధాన్యం కొనుగోలు చేసేలా జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇవ్వాలని,భీశెట్టి కోరారు

# ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## 40 వేల టన్నుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ , డిసెంబరు 20 : ధాన్యం తడవకుండా తగిన ముందుజాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించారు. నూర్పిళ్లు పూర్తయి సిద్దంగా ఉన్న సుమారు 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా జిల్లాలో ఏ ఒక్క రైతుకూ పంట నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. జిల్లాపై వర్షాల ప్రభావాన్ని ఆయన తమ ఛాంబర్ నుంచి టెలీకాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం మండల ప్రత్యేకాధికారులు, క్షేత్రస్థాయిలో తాసిల్దార్లు, ఇతర మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 2.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నూర్పిళ్లు పూర్తయి సిద్దంకాగా, వీటిలో ఇప్పటివరకు దాదాపు 1.83 లక్షల టన్నులను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులవద్ద కొనుగోలుకు సిద్దంగా ఉందని, తగిన జాగ్రత్తలను తీసుకొని ఈ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సివిల్ సప్లయిస్ అధికారులను ఆదేశించారు. దీనిపై ఎప్పటికప్పుడు తమకు నివేదికలు అందజేయాలన్నారు. శనివారం సాయంత్రంలోగా వీటి కొనుగోలు పూర్తి చేయాలని చెప్పారు. అదేవిధంగా కోతలు పూర్తయి కుప్పలు పెట్టిన పంటను, రెండు రోజులపాటు నూర్పిళ్లు జరగకుండా రైతులను హెచ్చరించాలని సూచించారు. సుమారు 170 ఎకరాల్లో పంటను కోసి, పనలుగా పెట్టడం జరిగిందని, అవకాశం ఉన్నంతవరకు వీటిని కూడా వీలైనంతవరకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. అవసరమైన టార్పాలిన్లు కూడా సిద్దంగా ఉన్నాయని చెప్పారు. జిల్లాలో శనివారం కూడా వర్షాలు పడే అవకాశం ఉందని, అన్నివిధాలా అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందుజాగ్రత్త చర్యలను తీసుకోవాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారులు మండలాల్లోనే ఉండి ధాన్యం కొనుగోలు, రక్షణ ఏర్పాట్లు, యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యలను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు, సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి జిల్లా కేంద్రంనుంచి పాల్గొన్నారు.

# నేడు మాజీ సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకలు

### మండల వైకాపా కన్వీనర్ మరియు ఎంపిపి ఉరిటి రామారావు వెల్లడి

### నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలి...

### ఉమ్మడి జిల్లాల జడ్పీవైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు

### జగనన్న పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహణ



గరుగుబిల్లి ,డిసెంబర్ 20, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో నిర్వహించనున్నామని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మండల పరి షత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు లు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గరుగుబిల్లిలో ఉదయం పది గంటల కు కేక్ కట్ చేయడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పం చులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరుకావాలని మండల వైకాపా కన్వీనర్ మరియు ఎంపీపీ రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు కోరారు.

# జగనన్న రాళ్ళల్లో డబ్బే..! డబ్బు..!!

### రాళ్ళపై పేర్లు చెరపడంలో అంతా అవినీతే!

### కాంట్రాక్టరు తో గ్రామ సర్వేయర్లు లాలూచీ.!

### కాంట్రాక్టర్ కు కాసులు కురిపిస్తున్న జగనన్న భూ రక్ష రాళ్ళు.!

### కూటమి నాయకులు స్పందించాలని ప్రజలు డిమాండ్.!








మెరకముడిదాం డిసెంబర్ 20 మేజర్ న్యూస్.జగనన్న భూ సురక్ష రాళ్ళలో డబ్బే! డబ్బు! కాంట్రాక్టర్లుకు వద్దంటే డబ్బులు వచ్చేస్తున్నాయి. తోస్తే దాడి! తీస్తే దాడి ! అన్నట్లు జగనన్న ప్రభుత్వంలో పాతిన రాళ్ళ మీద పేర్లు తొలగించడంలో, లక్షల్లో అవినీతి జరిగినట్లు బహిరంగ ఆరోపనులు వినిపిస్తున్నాయి. రాళ్ళ మీద జగనన్న పేర్లు ఉండ కూడదని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే అధికారుల అలసత్వముతో ఈ కార్యక్రమం ఆశయం పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. టెండర్లు పిలిచి పేర్లు చెరిపే కార్యక్రమం పారదర్శకంగా జరిగేందుకు ఎటువంటి చర్యులు లేవు. ఈ కారణంగానే రాళ్ళు పై జగనన్న పేర్లు చెరిపే కాంట్రాక్టరు, గ్రామ సర్వేయర్లు కుమ్మక్కై పోయారని ఆరోపణలు ఉన్నాయి. కొంత మేర వరకూ రాళ్ళ పైన పేర్లు తొలగించి, కొన్ని రాళ్ళను యధావిధిగా వదిలేశారని ఆధారాలతో కూడిన ఆరోపణలు వస్తున్నాయి."మా రూటే సెపరేటు" అన్నట్లు వారు వెళ్ళే రూటులో ఉన్న రాళ్ళ పైన మాత్రమే పేర్లు తొలగించి మారుమూలల్లో ఉన్న రాళ్ళను వదిలేస్తున్నారని ఆరోపనులు గుప్పు మంటున్నాయి. దీని ఫలితంగా కాంట్రాక్టరుకు శ్రమ లేకుండా డబ్బులు వచేస్తున్నాయని ఆరోపనులూ ఉన్నాయి. ఇవి ఆరోపణలు మాత్రమే కాదు. కొంత మేర నిజమే నని" మేజర్ న్యూస్" పరిశీలనలో తేలింది. విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం మేరకు గ్రామాల వారీగా మంజూరు కాబడిన రాళ్ళు వివరాలు ఇలా ఉన్నాయి. కొర్లాం 1290 మర్రివలస 981 సోమలింగాపురం 945 పులుగుమ్మి 761 శ్యామాయవలస 1281 పూతికవలస 1618 చెల్లాపురం 917 దశమంతపురం 905 యాడిక 1420 చినరవ్వాం 1517 రామాయవలస 1553 గొట్టుపల్లి 1013 విశ్వనాథపురం 1260 గొల్లలవలస 1139 సిరిదేవిపురం1442 బిల్లల వలస 1264 పొట్టోడువలసలో 385 రాళ్ళు ను" ఎరైజ్" చేసినట్లు మండల సర్వేయర్ కు సదరు కాంట్రాక్టర్ రిపోర్టు సబ్మిట్ చేసినట్లు సమాచారం. ఇందులో ఏది నిజమో! ఏది అబద్దమో! విచారణ జరిగితే గాని నిజాలు బయట పడే అవకాశం లేదు. అయితే ఇప్పటికే మండల సర్వేయర్ ఈ రిపోర్ట్ పై అయిష్టంగానే సంతకం చేసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారము ద్వారా తెలిసినది. ఇదిలా కాంట్రాక్టర్లు కు మిగిలిన డబ్బులో స్థానిక గ్రామ సర్వేయర్లుకు, పై అధికారులకు కొంత మొత్తం ముట్ట జెప్పినట్లు గుస గుసలు లు విపిస్తున్నాయి." తిలా పాపం తలో పిడికెడు" అన్నట్లు జగనన్న భూ రక్ష రాళ్ళు పుణ్యమా! ఆ శాఖకు సంబంధించిన అధికారుల అందరూ, లబ్ధి పొందేలా జగనన్న భూ రక్ష రాళ్ళు ఉపయోగపడ్డాయి. లక్ష్యం మాట ఎలా ఉన్నా, ఈ రాళ్ళతో కాంట్రాక్టర్లు కు డబ్బే! డబ్బు! ఇప్పుడు కూటమి ప్రభుత్యం నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని జగనన్న పేర్లు లేకుండా చేయాలన్న కార్యక్రమం పక్కదారి పట్టకుండా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కూటమి నాయకులు స్పందించి, ఈ విషయం పై పూర్తి విచారణ జరిపించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు ,రైతులు కోరుతున్నారు.

**డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వివరణ.!**

రాళ్ళు ఎరైజింగ్ లో జగనన్న పేర్లు చెరిపే కార్యక్రమం లో ఎటువంటి అవక తవకలు జరగ లేదన్నారు.అలా జరగడానికి వీలు లేదన్నారు. అలా జరిగిన పక్షంలో చర్యలు ఉంటాయన్నారు.గ్రామంలో ప్రతి రాయి మీద ఉన్న పేరును తప్పనిసరిగా తొలగించి తీరాలని అలా కానిచో మరలా, రీ ఎరైజింగుకు ఆదేశాలు ఇస్తామని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ డి. శ్రీనివాసరావు మేనేజర్ న్యూస్ కు వివరణ ఇచ్చారు.

# క్రీడాంధ్ర ప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో క్రీడా పాలసీ

### - రాష్ట్ర రవాణా, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ , డిసెంబర్ 20: రాష్ట్రంలో పెద్ద ఎత్తున క్రీడలను ప్రోత్సహించి క్రీడాంధ్ర ప్రదేశ్ గా రూపొందించే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ క్రీడాపాలసీని తీసుకు రావడం జరిగిందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్



రెడ్డి అన్నారు. రాష్ట్రంలో క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అన్ని ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు, స్టేడియంలు, అకాడమిలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. నగరంలోని విజ్జి స్టేడియంలో రూ.6.00 కోట్ల వ్యయంతో నిర్మించిన మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్జి స్టేడియంలోని మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ లో మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతి, జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్, శాప్ ఎం.డి. గిరీశ తదితరులు షటిల్ ఆడారు. జిల్లాకు చెందిన క్రీడాకారుల తో మంత్రులు, అధికారులు ముచ్చటించారు. ఈ సందర్భంగా క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో క్రీడా లోకం నిర్వీర్యం అయ్యిందన్నారు. రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రస్తుతం వున్న 2 శాతం రిజర్వేషన్ ను 3 శాతంకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కార్పొరేట్ స్థాయి వరకు పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేలా చేపడతామన్నారు. వచ్చే జాతీయ క్రీడలను 2027 లో అమరావతిలో నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో క్రీడా వసతులను కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. విజ్జి స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ దాదాపుగా గతంలో ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబు నాయుడు వున్న సమయంలోనే పూర్తయ్యిందని, మిగిలిన కొద్ది పనులను గత ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలి పెట్టిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మిగిలిన 15 శాతం పనులు పూర్తిచేసి ఈ స్టేడియంను క్రీడాకారులకు అందుబాటు లోకి తీసుకు రావడం జరిగిందన్నారు.

రాష్ట్ర చిన్న పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యలో క్రీడలను భాగంగా చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారిని క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చర్యలు చేపడు తోందన్నారు. ఉత్తరాంధ్రలో క్రీడాకారులకు విజ్జి స్టేడియంలో కల్పించిన సౌకర్యాలతో ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. యీ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతోనే నాడు మాన్సస్ ఛైర్మన్ పి. అశోక్ గజపతిరాజు ఉదారంగా 60 ఎకరాల స్థలాన్ని ఇవ్వడం వల్లే జిల్లా కేంద్రంలో విజ్జి స్టేడియం రూపుదిద్దుకొందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఈ స్టేడియం పూర్తి చేశామని చెప్పారు. క్రీడా పాలసీలో భాగంగా విజయనగరంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఎమ్మెల్యే అదితి గజపతి మాట్లాడుతూ ఎపుడో పూర్తి కావలసిన యీ స్టేడియం గత ఐదేళ్లలో చూపిన నిర్లక్ష్యం కారణంగా క్రీడాకారులకు అసౌకర్యం కలిగిందన్నారు. 1983లో ఈ స్టేడియంను నాటి



ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రారంభించారని గుర్తు చేశారు. గతంలో కేవలం క్రికెట్ స్టేడియంగా వున్న విజ్జి స్టేడియం ఆ తర్వాత కాలంలో ఇతర క్రీడలకు కూడా అవకాశం కల్పించిందన్నారు. గత ఐదేళ్లలో మల్టీ పర్పస్ ఇండోర్ హాల్ పూర్తి కాకపోవడంతో ఇది అసాంఘిక శక్తులకు నిలయంగా మారుతోందని తన తండ్రి అశోక్ గజపతిరాజు ఆందోళన చెందేవారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిని పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాప్ ఎం.డి. గిరీశ, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, డి.ఎస్.డి.ఓ వేంకటేశ్వర రావు, డిప్యూటీ రవాణా కమిషనర్ మణి కుమార్, రవాణా శాఖ అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

పార్వతీపురం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,



పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు పార్వతీపురం మన్యం జిల్లాలో ఘన స్వాగతం లభించింది. జిల్లా పర్యటనలో భాగంగా మక్కువ మండలం దుగ్గేరు పంచాయతీ బాగుజోల గ్రామానికి ఉప ముఖ్యమంత్రి శుక్రవారం చేరుకున్నారు. అక్కడ ఆయనకు రాష్ట్ర రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పుష్పగుచ్చాన్ని అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కురుపాం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ తోయక రాజేశ్వరి, పార్వతీపురం, పాలకొండ, నెల్లిమర్ల శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, లోకం మాధవి, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక,సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉప ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. తొలుత మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలుకగా, గిరిజన సంప్రదాయ నృత్యమైన ధింసా నృత్యంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని కాసేపు సందడి చేశారు.

# సుంకిలో వరి,అరటి పంటలను ధ్వంసం చేసిన ఏనుగులు




### సుంకి గ్రామ పరిసరాల్లో తిష్ట వేసిన కరిరాజులు.. కుప్పలుగా వేసిన వరి పంటలను ధ్వంసం చేసిన ఏనుగులు.....

### గెలలతో ఉన్న అరటి ,కూరగాయల పంటలను ధ్వంసం చేసిన కరిరాజులు

### పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న రైతులు...

గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సుంకి గ్రామంలో గురువారం రాత్రి పంట పొలాల్లో కుప్పలుగా వేసిన వరి పంటను ఏనుగులు ధ్వంసం చేశాయి. అదేవిధంగా గెలలతో ఉన్న అరటి పంటతో పాటు, కాయగూరల పంటలను ధ్వంసం చేశాయని గ్రామా నికి చెందిన కొట్నాన శ్రీనివాసరావు, రెడ్డి సింహాచలంలు తెలిపారు. నూర్పులు చేపట్టేందుకు పంట పొలాల్లో కుప్పలుగా వేసిన వరి పంటతో పాటు గెలలతో ఉన్న అరటి పంటను, అలాగే పొలాల్లో వేసిన కాయగూరల పంటలను ఏనుగులు ధ్వంసం చేయ డంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని పేర్కొన్నారు. కొమ రాడ, జిఎంవలస మండలాల నుంచి తరలివచ్చిన ఏనుగులు గడిచిన రెండు రోజుల నుంచి సంతోషపురం, సుంకి, పరిసర ప్రాంతాల్లో సంచరి స్తున్నాయి. వరి, అరటి, తదితర పంటలు చేతికదుతుందన్న సమయంలో ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుంకి గ్రామ ఏనుగులు సంచరిస్తుండడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగు లను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# కొత్తపేటలో వర్షానికి తడిసిన 24 హెక్టార్లు వరిచేను

నెల్లిమర్ల, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: మండలంలోని కొత్తపేట గ్రామంలో 24 హెక్టార్లలో వరి పంట వర్షాలకు తడిసినట్లు గుర్తించామని మండల వ్యవసాయ అధికారిణి ఎం పూర్ణిమ చెప్పారు. సీఎస్ డీటీ ఆర్ శంకరరావుతో కలిసి గ్రామంలో వర్గానికి తడిసిన వరిపంటను శుక్రవారం ఆమె పరిశీలించారు తడిసిన పనలపై ఉప్పునీటి ద్రావణం పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత ఆరబెట్టుకుని, ఆరిన తర్వాత నూర్పు వేసుకోవాలని సూచించారు. వారి వెంట ఏఈఓ నాగరాజు, వీఏఏ శ్యామ్ కుమార్ ఉన్నారు.



# గిరిజన అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

### వర్షానికి లెక్కచేయని డిప్యూటీ సి యం పవన్ కళ్యాణ్

### సమయపాలన పాటించిన డిప్యూటీ సి యం.

### గిరిజన రోడ్లు శంకుస్థాపన తో డోలి మోతలకు చెక్

పార్వతీపురం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ : గిరిజన తండాలను అభివృద్ధి చేసి వారికీ సంక్షేమ ఫలాలు, మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బోరున వర్షం పడుతున్న లెక్క చేయకుండా ఇచ్చిన మాటప్రకారం గిరిజనుల ఇబ్బందులు తెలుసుకుని గిరిజన శిఖర గ్రామాలకు అయన వెళ్లి గిరిజనులు ఇబ్బందులు నెరవేర్చారు. దీంతో గిరిజనులు ఆనందానికి అవదులే లేవు. అయితేగిరిజన గ్రామాలకు రోడ్లు వేయడం కొన్ని సవత్సరాల గా వారికీ కలగానే మిగిలిపోయింది. డిప్యూటీ సి యం రాకతో ఇప్పటికి వారి కల నెరవేరింది. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకి విశాఖ నుండి రోడ్డు మార్గన సాలూరు చేరుకున్నారుపవన్ కళ్యాణ్. సాలూరు మీదుగా మక్కువ మండలం. గిరి శిఖర గ్రామమైన బాగుజోలకు చేరుకున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోయినా ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం - గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ పర్యటనకి బయలు దేరి గ్రామానికి చేరుకున్నారు. నియోజకవర్గం పనసభద్ర పంచాయతీ బాగుజోలకు వెళ్లారు. మన్యం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. 19 నూతన రోడ్లకు శంకుస్థాపనలు చేసారు. దాదాపు 36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ. మేర నూతన రోడ్ల నిర్మాణం చేపట్టెందుకు శంకుస్థాపన చేసారు. రోడ్ల నిర్మాణంతో 55 గిరిజన గ్రామాలకు చెందిన 3782 మందికి డొలీల బాధల నుండి విముక్తి కలిగిందని గిరిజన గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు.









## వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి



మాడుగుల మేజర్ న్యూస్ :మండలంలో కోత కోసిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు తన సిబ్బందితో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ -2024 లో మాడగుల మండలంలో 11 వేల ఎకరాలలో వరి పంట సాగవుతోన్నదని, దీనిలో 80% శాతం వరకే వరి పంట కోతలు పూర్తయినవని. బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు మూడు రోజులనుండి. కురుస్తున్న వర్షాలకు, ఈ వారంలో కోతలు కోసి ఆరబెట్టిన వరి పనలు తడిచినవని. వీరనారాయణణం, సత్యవరం గ్రామాలలో పర్యటించి తడిచిన వరి పనలను పరిశీలించడం జరిగిందన్నారు. వర్షాలు తగ్గముఖం పట్టిన వెంటనే తడిచిన పనలపై ఒక లీటరు నీటికి 50 గ్రామల కల్లు ఉప్పు కలిపి పిచికారీ చేసినట్లయితే దాన్యం మొలకెత్త కుండా మరియు రంగు మారకుండా కాపాడు కోవచ్చునని రైతులకు కిఅవగాహన కల్పించామన్నారు.ఈ కార్య క్రమంలోత మండల వ్యవసాయ అధికారి ఎమ్.వాసుదేవ రావు, విస్తరణ అధికారి కే. వరప్రసాద్, స్థానిక నాయకోలు జెరి పోతుల సూర్యనారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు సేవలకు దక్కిన గౌరవం



రావికమతం డిసెంబర్ 20 మేజర్ న్యూస్: మండలంలో మేడివాడ హైస్కూల్లో ప్రత్యేక ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బొడ్డు మహాలక్ష్మి నాయుడు ను డీఈవో జి.అప్పారావు నాయుడు ప్రశంసలతో ముంచేత్తారు. అనకాపల్లి జీవి ఎం సి గర్ల్స్ హై స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఉపాధ్యాయులు కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో దివ్యాంగు విద్యార్థులకు ప్రభుత్వపరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నూరు శాతం అందేందుకు కృషి చేస్తున్నారన్నారు. వీటితోపాటు దాతల సహకారంతో కూడా దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన నిత్యవసర వస్తువులు కూడ సమకూర్చేందుకు ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లాలో ప్రత్యేక ఉపాధ్యాయులు నాయుడును స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# అపోలోలో అంబులెన్స్ సపోర్ట్ సర్వీస్ ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్

### - ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం..

ఆరిలోవ, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్): అపోలో హాస్పిటల్స్, విశాఖపట్నం సిటీ పోలీస్ సహకారంతో అంబులెన్స్ సపోర్ట్ సర్వీస్ ను ఆరిలోవ హెల్త్ సిటీ అపోలో హాస్పిటల్స్ ప్రాంగణంలో నగర పోలీస్ కమిషనర్. డాక్టర్ శంక బ్రతాభగ్చి శుక్రవారం ఉదయం ప్రా రం భిచారు.విశాఖ నగర పరిసర ప్రాంతాలలో ప్రమాదాలలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి తక్షణమే అస్పత్రికి తరలించేందుకు అంబులెన్స్ సపోర్ట్ సర్వీసు ఎంతగానో దొహత పడుతుందని పోలీస్ కమిషనర్ అన్నారు.విశాఖపట్నం సిటీ పోలీస్ యూనిటీ పరిధిలో ప్రతి రోజు జరుగు రోడ్డు ప్రమాదాలలో, గాయపడిన వారు సకాలం లో హాస్పిటల్ కు చేరుకోలేకపోవడంతో కొన్ని సందర్భములలో ప్రాణాలు కోల్పోవాల్సివస్తుందన్నా రు.దీన్ని నివారించడానికై సిటీ పోలీస్ యూనిట్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు పరిదిలో జరుగు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, తక్షణం వైద్య



సేవలు అందించదానికి,అవసరమైన చికిత్స కొరకు, రోడ్డు ప్రమాదము జరిగిన పోలీస్ స్టేషన్ కు దగ్గరలో ఉన్న అపోలో,సెవెన్ హిల్స్, మెడికవర్, గీతం, కే జి హెచ్ గాయత్రి, క్వీన్స్ ఎన్ ర్ ఐ,అనిల్ నీరుకొండ,టెహార, కిమ్స్ ఐకాన్, పినాకిల్, కేర్ తదితర ఆస్పటల్ కు తరలిస్త మన్నారు.అపోలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రామచంద్ర మాట్లాడుతూ ఈ అపోలో హాస్పిటల్ అంబులన్స్ సర్వీస్ లో ఆక్సిజెన్ సిలిండర్,డిఫిబ్రిలెటర్ తో పాటు గుండె సంబందిత మానిటర్ సెక్షన్ ఆపరేటసీ,ఇ సి జి . యంత్రము,శ్వాస అందించే పరికరాలు,ఐ వి ద్రావణలు ,అత్యవసర చికిత్సకు సంబదించిన అన్ని రకాల మందులు,అంబూ బ్యాగ్,అత్యవసర చికిత్స చేయు ప్రత్యేక వైద్య సిబ్బంది ఉంటారన్నారు.అంబులెన్సు సాయానికి 1066 కు ఫోన్ చేయాలన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లో పై అవగాహన

### పలాసలో జెండర్ సెన్సిటైజేషన్ క్యాంపెయిన్

పలాస, డిసెంబర్ 20 మేజర్ న్యూస్: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జెండర్ సెన్సిటైజేషన్ క్యాంపెయిన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళ విద్యార్థులు శ్రీ సాయి సరస్వతి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడ బాలికలకు గుడ్ టచ్ బడ్ టచ్ ల పై అవగాహన కల్పించారు.ఇతరులు ఎవరైనా వారితో అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ఆ విషయాన్ని తల్లికి మరియు మహిళా ఉపాధ్యాయురాలకు చెప్పాలని



అవగాహన కల్పించారు.అదేవిధంగా పలాస ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బాల్య వివాహాలు ఒక దురాచారం అని అవి కలుగజేసే దుష్ప్రభావాలను గూర్చి వివరించారు.మరియు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అంతే కాకుండా మహిళలు ఆరోగ్యం కోల్పోతారు అని అన్నారు.ముఖ్యంగా రక్తహీనత,పోషక ఆహార లోపాలు వంటి వాటితో బాధపడుతూ బలహీనమైన శిశువులకు జన్మిస్తారని ప్రసూతి మరణాలు అధికంగా సంభవిస్తున్నాయని వివరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అధ్యక్షత వహించగా,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ ఏ సునీత,సభ్యులు ఆర్ దీపకుమారి,కె.రోజారాణి మరియు మహిళ విద్యార్డులు పాల్గొన్నారు.

# దళితులంటే ఎందుకంత వివక్ష చూపిస్తున్నారని.?

## 10 దళిత కుటుంబాల ఆవేదన....



సీతానగరం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :దళితుల అన్న దళిత కుటుంబాల అన్న అధికారులకు . కొంతమంది ప్రజా ప్రతినిధులు ఎందుకంత వివక్ష చూపిస్తున్నారని రంగంపేట పంచాయతీ పరిధిలో గల అనంతరాజుపేట దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామ సచివాలయ పరిధిలో అట్టహాసంగానూ ఆర్భాటం గాను ఒకేరోజు రాష్ట్రంలో ఉపాధి హామీ గ్రామసభలను ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం, మొదటి ప్రాధాన్యతగా మౌలిక సదుపాయాలు కల్పనకోసం ( సీసీ రోడ్లు నిర్మాణం, త్రాగునీరు ) గ్రామ సభల్లో ప్రజలకు అవసరం మాకు పనులు కోసం తీర్మానాలు తీసుకుంది. ముందుగా వెనుకబాటుకు గురవుతున్న దళిత, గిరిజనుల( ఎస్సీ,ఎస్టీ) నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు నిబంధనలకు విరుద్ధంగా తమ అనుయాయులు, రాజకీయ పలుకుబడి ఉన్న పెద్దల నివాసాల్లో మౌలిక సదుపాయాల పనులు ప్రారంభించడం ఎంతవరకు న్యాయంఅని .గత ప్రభుత్వ హాయాయంలో నిర్లక్ష్యానికి గురయ్యామని. ఈ కూటమి ప్రభుత్వము లోనైనా తమకు న్యాయం జరుగుతుందని అనుకోవడం ఎండమావుల్లో నీరు వెతుక్కోవడం చందంగా ఉందని. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికార యంత్రాంగము తక్షణమే స్పందించి దళిత పేటలో సీసీ రోడ్డు నిర్మాణము తక్షణమే ప్రారంభం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోగ్రామ దళితులు రాయిపల్లి గౌరు .రాయిపల్లి సింహాచలం.వెలగాడ వెంకటి.వెలగాడ చిన్నమ్మ .రాయిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ సి యం పవన్ కళ్యాణ్ పర్యటనలో

# భారీ బందోబస్త్

### ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి ఐ పి ఎస్

పార్వతీపురం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లాలో



పర్యటనలో భాగంగా మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ బాగుజోల గ్రామానికి విచ్చేసి గిరిజన గ్రామాలకు బాగుజోల నుండి సిరివర రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసే కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపిఎస్ రూట్ బందోబుస్తూ ఏర్పాట్లును దగ్గరుండి పరిశీలించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ని జిల్లా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చా లను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## విశాఖ పాల డైరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి వైసీపీకి రాజీనామా



గొలుగొండ మేజర్ న్యూస్. గొలుగొండ మండలం చిన్నయ్య పాలెం గ్రామానికి చెందిన చిటికెల రాజకుమారి విశాఖ పాల డైరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. చిటికెల రాజకుమారితోపాటుపాటు డైరీ చైర్మన్ ఆడారి ఆనందు 12 మంది పాలకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేశారు.

### గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

పార్వతీపురం,కొమరాడ మండలం,డిసెంబర్20 మేజర్ న్యూస్ : వ్యాదులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. మండలంలో కె.ఆర్.బి పురం, కొమరాడ పిహెచ్సిలు మరియు కుమ్మరిగుంట గ్రామం శుక్రవారం సందర్శించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సీజనల్ వ్యాదులు, జ్వరాలు మండలంలో ఎక్కడైనా నమోదు అవుతున్నాయా,వాటి ప్రభావం ఏ మేరకు ఉంటుందని వైద్యాధికారులు,సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒపి,ఐపి,ల్యాబ్,పార్చురిషన్ రికార్డులు తనిఖీ చేసి ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షలు వివరాలు,నివేదికల ద్వారా వైద్యసేవలు అందుతున్న తీరును పరిశీలించారు.అక్కడ రోగులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని సిబ్బందికి తాడు సూచనలు చేశారు. కొమరాడ పిహెచ్సీలో అప్పుడే ప్రసవం జరిగిన తల్లి,బిడ్డ ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. డా. జగన్మోహన్ సిబ్బందితో సమీక్షించి గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా తదితర సీజనల్ వ్యాదులు ఎక్కడ నమోదు అయినా ఆరోగ్య పర్యవేక్షకులు,వైద్య సిబ్బంది వెంటనే క్షేత్ర స్థాయిలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాల్లో విరివిగా వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. త్రాగునీరు విషయమై ప్రజలను అప్రమత్తం చేయాలని,కాచి చల్లార్చిన నీటిని తీసుకునేలా అవగాహన కల్పించారు.నీటి స్వచ్ఛతపరీక్షలు నిర్వహించాలన్నారు. మారుమూల,గిరిశిఖర గ్రామాల్లో ప్రాథమికంగా అవసరమైన మందులు,పరీక్షలు అందుబాటులో ఉంచాలన్నారు. అక్కడ గర్భిణీలను ప్రసవ గడువుకు నెల ముందుగానే గర్భిణీ వసతి గృహాల్లో చేర్చాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య సర్వేల తీరుపై ఆరా తీశారు.



# రామతీర్థంలో ఘనంగా సహస్ర శ్లోక రామాయణ పారాయణం

నెల్లిమర్ల, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలోని శ్రీ రామచంద్రస్వామి వారి ఆలయంలో సహస్ర శ్లోకీ రామాయణం పారాయణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కందాల్ రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో విశాఖపట్నానికి చెందిన భగవత్ రామానుజ దాస బృందం సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామి వారి సన్నిధిలో శ్లోక పారాయణం గావించారు. ఈ సందర్భంగా శ్రీ రామస్వామి వారిని అర్చకులు విశేషంగా పూలతో అలంకరించారు. రాజగోపాలాచార్యులు మాట్లాడుతూ శ్రీమద్రామాయణములోని 24 వేల శ్లోకములను 1050 శ్లోకములుగా సంకలనం చేసి సహస్ర శ్లోకి రామాయణంగా పుస్తకము తయారు చెయ్యడం జరిగిందన్నారు. ఈ సహస్ర శ్లోకి రామాయణము పారాయణగా 108 క్షేత్రములలో పారాయణం చేయాలనీ సంకల్పం చేశామన్నారు. ఇప్పటికే సింహాచలం, శ్రీరంగం, కాంచిపురం, పూరి వంటి 15 క్షేత్రాల్లో పారాయణం చేసి, రామతీర్థంలో 16వ పారాయణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రాష్ట్రరవాణా, స్పోర్ట్స్ శాఖ
# మంత్రికి స్వాగతం
### నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర రవాణా, స్పోర్ట్స్ శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డిగారికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఘన స్వాగతం పలికారు. శనివారం ఆర్టిసి డిపోలో కొత్త బస్సులు మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం సీతానగరంలో బస్ షెల్టర్, తర్వాత నర్సిపురం సమీపంలో డ్రైవర్ శిక్షణ మైదానం , అనంతరం ఎస్విడి కళాశాల వద్ద క్రీడా సముదాయానికి మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్వాగతం



పలికారు. నియోజకవర్గ పరిస్థితులపై పలు అంశాలను మంత్రిగారి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు సీతారాం, కోల మధు, వెంకటేష్, రౌతువేణు, బోను చంటి, జనసేననాయకులు చంద్రక అనిల్ నాయకులు పాల్గొన్నారు.

# తీరం కోతకు గురికాకుండా చర్యలు చేపట్టండి
### అధికారులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సూచన





భీమునిపట్నం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ : ఉత్తరాంధ్ర జిల్లాలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, సముద్రం అలల తాకిడికి తీరం కోతకు గురవుతుందని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని భీమిలి జోనల్ అధికారులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సూచించారు. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం సందర్బంగా గత నాలుగు రోజులుగా ఎడతెర్పిలేకుండా కురుస్తున్న వర్షాలకు, ఉప్పెనలా పొంగుతున్న సముద్రపు అలలతాకిడికి తీర ప్రాంతం కోతకు గురవుతుందని గంటా నూకరాజు అన్నారు. ముఖ్యంగా మత్స్యకారుల గ్రామం బోయవీధి సామాజిక భవనం ఎదురుగా తీరప్రాంతం వెంబడి ఉన్న గోడ సముద్రం అలల తాకిడికి లోపలకు సొచ్చుకొని రావడంతో ప్రమాదఘుడియల్లో ఉందని అన్నారు. నోవేటల్ ఎదురుగా సముద్రం ఇంకా ముందుకు వస్తుందని అన్నారు.

ప్రస్తుతం ఈ రెండు ప్రాంతాల్లో తాత్కాలికంగా కోతకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో సముద్రం ముందుకు వచ్చి తీరం గోడతో పాటు రోడ్లు అన్నీ కొట్టుకుపోయే పరిస్థితి ఉందని అన్నారు. దీనికారణంగా మత్స్యకారుల గ్రామాలు అయిన బోయవీధి, ఎగువపేట ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ఎక్కడైతే సముద్రం కోతకు గురవుతుందో ఆ ప్రాంతాన్ని సందర్శించి స్థానిక మత్స్యకారులతో చర్చించి నివారణ చర్యలు చేపట్టాలని గంటా నూకరాజు కోరారు.

## జిల్లా వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షుడిగా వలిరెడ్డి



చీపురుపల్లి డిసెంబర్ 20 మేజర్ న్యూస్: వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడిగా వలిరెడ్డి శ్రీనివాస నాయుడు ని రాష్ట్ర నాయకులు ఎంపిక చేశారు. తనపై నమ్మకం వుంచి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడిగా నియమించిన వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై. యస్.జగన్మోహన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంట్ మాజీ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ లకు శ్రీనివాస నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే పార్టీ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తాను పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కష్టపడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తోడుగా వుంటామని, వైస్సార్ పార్టీ బలోపేతానికి ప్రచార విభాగాన్ని కీలకం చేస్తామని పేర్కొన్నారు. ఇంతటి అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 28న కుంచావారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం
### తుపాను కారణంగా వాయిదా

అనకాపల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: పట్టణములో ప్రసిద్ధి చెందిన కుంచావారి శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారిని 1811వ సంవత్సరంలో స్థాపించారు. అప్పటినుంచి ప్రతి ఏటా అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 21న శనివారం జరగవలసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు తుపాను కారణంగా ఈనెల 28వ తేదికి మార్పు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు) తెలియజేశారు.



# ప్రజల మద్దతుతో పోరాటం..!
### ఈనెల 28న కోరి గ్రామంలో సభ
### బడి దేవరకొండ పర్యవేక్షణ కమిటీ పిలుపు

పార్వతీపురం రూరల్ డిసెంబర్ 20 ( మేజర్ న్యూస్): మండలంలోని కోరి-వెలగవలస గ్రామాల సరిహద్దుల్లో ఉన్నటువంటి బడిదేవరకొండ పై ఎట్టి పరిస్థితుల్లో అక్రమ మైనింగ్ జరగకుండా అడ్డుకుంటామని ఈ విషయంలో పర్యవేక్షణ కమిటీ కి ప్రజల సహకారం ఎంతో అవసరమని సభ్యులు ఎం కృష్ణమూర్తి అన్నారు. పోరాటంలో భాగంగా గతంలో బాధిత గ్రామాల ప్రజల సహకారం కోరుతూ పాదయాత్ర పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే .అయితే అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడం, దానికి తోడు వ్యవసాయ పనుల్లో రైతాంగం నిమగ్నం అవడంతో ఈ పాదయాత్ర కాస్త వాయిదా పడింది. అయితే ఈ నెల 28వ తేదీన పెద్ద సంఖ్యలో బహిరంగ సభ నిర్వహించి రైతుల మద్దతును కూడగట్టడమే కాకుండా పోరాటంలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేస్తామని బడి దేవరకొండ పర్యవేక్షణ కమిటీ సభ్యులు అంటున్నారు. వాస్తవానికి బడి దేవరకొండను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజలతో పాటు నాయకులకు ఉంది అయితే స్వార్ధపూరిత రాజకీయం మూలంగా బడా



బాబులు తెర వెనుక ఉండి అమాయక ప్రజలతో పోరాటాలు ఆందోళనలు చేయిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో అనేకమార్లు బడిదేవరకొండ కాపాడుకునే విషయంలో వెనక్కి తగ్గేది లేదని అనేక రాజకీయ పార్టీలు తొడలు చాచాయి. ఇప్పుడేమో కొండ ఇదేచగా తరలిపోతున్న కనీసం దానిపై ఒక్క నాయకుడు కూడా పెదవి విప్పడం లేదు. ఈ ప్రాంతంలో బడిదేవరకొండకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న సంగతి రైతంగంతో పాటు నాయకులకు అధికారులకు తెలిసిందే. అయినప్పటికీ ఇంత అక్రమంగా కొండపై మైనింగ్ త్రవ్వకాలు చేస్తున్న అధికార యంత్రాంగం గాని, ప్రజాప్రతినిధులు గాని దాన్ని అడ్డుకునేందుకు ముందుకు రాకపోవడంపైఅనేక అనుమానాలు నెలకొంటున్నాయి. ఒకానొక దశలో కొండపై మైనింగ్ నిర్వహించుకు నేందుకు గత ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చి ఆయా మైనింగ్ యజమానులకు కొండంత దన్నుగా ఉన్నారన్న ఆరోపణలు కూడా పలుచోట్ల వినిపిస్తున్నాయి. ఆ కారణంతోనే జిల్లా అధికారులు బడి దేవరకొండ విషయంలో దృష్టి సారించకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అలాగే ప్రస్తుత కూటమి నాయకులకు కూడా మైనింగ్ వ్యాపారులతో సత్సంబంధాలు ఉన్నాయని, పలువురు ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు.ఏదేమైనా ప్రజల భాగస్వామ్యంతో బడి దేవరకొండపై రానున్న రోజుల్లో జరిగే పోరాటం ఏ రూపం దాలుస్తుందో ....?ఈ పోరాటంలో ఎంత మంది బలి అవుతారు....? లేక పోలీసులు ఎందరిపై కేసు నమోదు చేస్తారో...? తెలియదు కానీ మైనింగ్ కంపెనీల ప్రతినిధులు ఇచ్చిన ముడుపులు తీసుకొని మాత్రం ప్రజాప్రతినిధులు నోరు మూసుకున్నారన్నది అక్షర సత్యం.




## నేడే కొత్తూరులో సీజీఆర్ఎఫ్

అనకాపల్లి, డిసెంబర్ 20, మెజర్న్యేస్: ఏపీఈపీడిసీఎల్ ఆధ్వర్యంలో కశింకోట డివిజన్, కశింకోట సబ్ డివిజన్ పరిధిలోని అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామంలోని 33/11 కేవీ కశింకోట (కొత్తూరు) సబ్ స్టేషన్ నందు శనివారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించబడునని సీజీఆర్ఎఫ్ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున కశింకోట డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ ఈ అవకాశమును వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారము పొందవలసినదిగా కోరారు. ఈ సమావేశానికి సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ డా.బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్.మసిల మణి, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్ హాజరవుతారని తెలిపారు.

## ప్రాంగణ నియామకాలలో 42 మంది ఎంపిక

ఆనందపురం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :ఆనందపురం మండలంలోని గిడిజాల పంచాయతీలో గల సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ప్రముఖ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థ సెయింట్- గోబియన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన ప్రాంగణ నియమికాల్లో వివిధ అంచెల్లో పరీక్షల నిర్వహించగా 42 మంది ఎంపిక చేశారని కళాశాల



ప్రిన్సిపాల్ డాక్టర్ మహేశ్వరరావు తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు 2 లక్షలు వార్షిక వేతనం ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ కార్తీక్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు కళాశాల కరస్పాండ్ వేణుగోపాల్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ ,మెకానికల్ విభాగాధిపతి రాజేంద్రప్రసాద్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి బంగారు ఆభరణం బహూకరణ

నెల్లిమర్ల, డిసెంబరు 20, మేజర్ న్యూస్: నెల్లిమర్ల మండలం పెద బూరాడపేట గ్రామంలోని ఆలయంలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారు విగ్రహానికి బంగారు ఆభరణాన్ని చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర శుక్రవారం బహూకరించారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పిండి వంటలు, స్వీట్స్ నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కార వేదిక రెవిన్యూ సదస్సు

చీపురుపల్లి డిసెంబర్ 20 మేజర్ న్యూస్: భూ సమస్యల పరిష్కార వేదికగా రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎన్




రాజారావు కోరారు. మీ భూమి మీ హక్కు నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా శుక్రవారం మండలంలోని గొల్లలములగాం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మీ భూమి మీ హక్కు నినాదంతో ప్రజల భూముల రక్షణ కల్పించే విధంగా ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ 2024ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగానే గ్రామ సదస్సులు నిర్వహించి గ్రామాలు వారిగా భూ సమస్యల పై రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్ల మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యల తేడాలు తదితర విషయాలు గ్రామ సభల్లో రైతులు ఫిర్యాదు చేయాలన్నారు. రీ సర్వేల కారణంగా రికార్డు నమోదైన తప్పులు, కబ్జాలు కారణంగా కోల్పోయిన భూములు, అసైన్డ్ భూములు, చుక్కల భూములను కూడా ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా ఫిర్యాదు స్వీకరించి పరిష్కార మార్గం చూపుతామన్నారు. మండలంలో ఇప్పటివరకు గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా 700కు పైగా వినతులు రైతుల నుంచి స్వీకరించామన్నారు. ఫిర్యాదులను పరిశీలించి మండల స్థాయిలో పరిష్కారానికి అవకాశం వున్నా సమస్యలను పరిష్కరించి జిల్లాస్థాయిలో పరిష్కరించదగినవి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, టీడీపీ నాయకులు గడే సన్యాస అప్పలనాయుడు, అలమండ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి వాలంటరీ విభాగం అధ్యక్షుడిగా సూరిశెట్టి సురేష్

గొలుగొండ మేజర్ న్యూస్. వైఎస్ఆర్సిపి నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి వివిధ నూతన మండల కమిటీలను నియమించారు. ఈ నియమాకల్లో గొలుగొండ మండలం కృష్ణదేవిపేట గ్రామానికి చెందిన సూరిశెట్టి సురేష్ ను వాలంటీర్ల విభాగం అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా సూరిశెట్టి సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంతో ప్రతిష్టాత్మకమైన వాలంటీర్ల విభాగం అధ్యక్షుడిగా నియమించినందుకు నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే వైయస్సార్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా సురేష్ తెలిపారు.



## నీటి మునిగిన వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి

ఆనందపురం, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : ఆనందపురం మండలంలో జగన్నాధపురం , వెల్లంకి పొడుగుపాలెం, కుసులవాడ గ్రామాల్లో వరి పొలాలని సందర్శించారు. మండలంలో సుమారుగా 35 ఎకరాలు వరకు



వరి పంట కోత కోసి, పనల్లో ఉన్నట్టు,అలానే తుఫాను కారణంగా సుమారు 175 ఎకరాలు వరకు రైతులు వరి పంట కోత కోయకుండ వాయిదా వేసుకున్నట్లు తెలియపరిచారు. నీరు పొలాల్లో నిలిచినట్లైతే వెంటనే గట్లు కొట్టి నీటిని బయటికి పంపెలా తగు చర్యలు తీసుకోమని ,అలానే తుఫాను ఉధృత తగ్గగానే ధాన్యం మొలకెత్త కుండా 2 శాతం ఉప్పు ద్రావణం పనలు తడిచేటట్టు పిచికారీ చెయ్యవలసినది గా రైతులకు సూచించారు . 2% ఉప్పు ద్రావణం అనగా ఒక లీటర్ నీటిలో 20 గ్రాములు కళ్ళు ఉప్పు (గడ్డ ఉప్పు )ను, అనగా ఒక ట్యాంక్ నీటిలో సుమారు 250 గ్రాములు ఉప్పు కలిపి పిచికారీ చెయ్యమని సూచించారు.అలాగే కొన్ని పొలాల్లో చేలు పడిపోయిన సందర్భాలలో, వెంటనే పాయలు తీసి ప్రక్క ప్రక్క ఉన్న దుబ్బులను కలిపి కట్టలుగా కట్టి నిలబెట్టమని రైతులకు వివిధ సూచనలు అందచేశారు. జిల్లా వ్యవసాయ అధికారులతో పాటు మండల ఏవో సంధ్యా రత్నప్రభ ఉన్నారు.

# ఎండైనా, వనైనా పోరాటం ఆగదు
### డిమాండ్స్ నెరవేర్చే వరకు పోరాటం... కలెక్టర్ కార్యాలయం వద్ద “వంటా వార్పు “

పార్వతీపురం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ : ఎండైనా, వానైనా డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం ఆగదని గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు స్పష్టం చేసారు.ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారంఎడతెరిపి లేని వర్షం లో సైతం “వంటా -వార్పు”కార్యక్రమం నిర్వహించారు.31 వ రోజు దీక్షలు కొనసాగించారు.గిరిజన సంక్షేమ సంఘం,ఐద్వా, యూ టీ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, సీ ఐ టీ యూ, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ, కార్మిక సంఘం



నాయకులు పీ. రంజిత్ కుమార్, వీ. ఇందిరా, కె. భాస్కరావు, డేవిడ్,కొల్లి సాంబ మూర్తి,పీ. సంఘం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా నాయకులు, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన మంత్రి మొండి వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు.న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చే వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు.కనీస వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు.సోషల్ వెల్ఫేర్, బీ సీ వెల్ఫేర్ గురుకులాల్లో, కేజీబీవీ,ఆ శాఖల్లో ఇస్తున్న జీతాలు కూడా ఇక్కడ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.సుప్రీం కోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన ఇవ్వకపోతే ఎలా అని అన్నారు. గత 15-16సంవసరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.డి ఎస్సీ నుండి గిరిజన గురుకుల ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోమాసం..

**పట్టుబడిన కంటైనర్.. పాతిపెట్టిన పోలీసులు... ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు.!**



నక్కపల్లి, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : గుట్టుచప్పుడు కాకుండా జాతీయ రహదారి మీదుగా గోమాసాన్ని తరలిస్తుండగా నక్కపల్లి పోలీసులు కంటపడింది. పోలీసుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. విజయనగరం సమీపంలో ఉన్న సంతపాలెం వద్ద నుంచి రాజమండ్రి వైపు మినీ కంటైనర్ లో 5000 కేజీలు తో వస్తున్న వాహనాన్ని రాబడిన సమాచారం మేరకు కుమార్ స్వామి నేతృత్వంలో ఎస్సై సన్నీ బాబు తో పాటు మిగతా సిబ్బంది మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు సీఏకే. కుమారస్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ గోమాంసం ఎవరికి తెలియకుండా తరలిద్దామనుకున్నారని, కానీ వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం వాహనాలు తనిఖీ చేయగా 5000 కేజీలున్న సుమారు 15 లక్షల విలువచేసే గోమాంసాన్ని తరలిస్తున్నట్లు గుర్తించమని చెప్పారు. డ్రైవర్ మణికంఠను విచారించగా 5 గురు వ్యక్తులు కలిసి ఈ మినీ కంటైనర్ లో ఈ మాంసాన్ని తరలించేందుకు సిద్ధమయ్యారని చెప్పినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక వీఆర్వో రెవెన్యూ అధికారులు సమక్షంలో పంచిన నిర్వహించి 5000 కేజీల గోమాంసాన్ని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో గల ఒక చెరువు వద్ద పాతి పెట్టడం జరిగిందని సీఐ



కుమారస్వామి స్థానికులు తెలిపారు. ఈ మాంసాన్ని కొన్నవారు ఎవరు.. ఎక్కడికి పంపిస్తున్నారు. దీనిని ఎవరి ద్వారా కొన్నారు... వీటన్నిటి పైన పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని మణికంఠ ఇచ్చిన సమాచారం మేరకు ఐదుగురు వ్యక్తులను గుర్తించమని వారిపై కేసు నమోదు చేశామని విచారణ అనంతరం అరెస్ట్ చేయడం జరుగుతుందని చెప్పారు.

## పేకాట శిబిరంపై దాడి నలుగురు అరెస్టు

**కృష్ణదేవి పేట ఎస్సై వై తారకేశ్వరరావు**



గొలుగొండ మేజర్ న్యూస్. కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఎల్ పురం గ్రామం శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులు ను అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్ఐ వై తార్కేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎయల్ పురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారంతో దాడి చేయడంతో నలుగురు వ్యక్తులతో పాటు వారి వద్ద నుండి 3280 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎవరైనా పేకాట కోడి పందాలు అసాంఘిక కార్యక్రమాలు కు పాల్పడినట్లయితే లాంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు అలాగే అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే పోలీసులకు ప్రజలు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు.

## పాలవలసలో ప్రతిష్టాపకంగా రెవెన్యూ సదస్సు

అనందపురం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : ఆనందపురం మండలం పాలవలస గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రీసర్వే డిటీ గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు పలు



ఫిర్యాదులు అందాయని అందులో భాగంగా రి సర్వేలో ముఖ్యంగా కొలతల్లో తేడాలు ఉన్నట్లు రైతులు తెలిపారు. అవకాశం మేర సమస్యను పరిష్కారం చేస్తామని డిటీ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగోతి అచ్చి అమ్మ, ఎంపీటీసీ రౌతు శ్యామల వెంకట్రావు, జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, భీమిలి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రౌతు శ్రీను, నాగోతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు

**ఎనిమిది మంది అరెస్టు..**

నక్కపల్లి డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. ఈ మేరకు మండలంలోని అమలాపురం శివారు పాటిమీద తోటల్లో పేకాట ఆడుతున్న శిబిరంపై సిఐ కె కుమార స్వామి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుంచి 1,2,700 నగదు 8 సెల్ ఫోన్లు స్వాధీనం పరుచుకున్నట్లు సీఐ కుమారస్వామి గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. పట్టుబడిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో సీఐ కుమారస్వామి తో పాటు ఎస్సై సన్నీ బాబు ,కానిస్టేబుల్ మహేష్, కిరణ్, రాజు లతోపాటు పలువురు ఉన్నారు.



## తగరపువలస బాలాజీ నగర్ రెవెన్యూ సదస్సు

తగరపువలస, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ : తగరపువలస రెవిన్యూ గ్రామ సదస్సు బాలాజీ నగర్ సచివాలయం ప్రాంగణంలో జరుగుతుంది. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు రెవెన్యూ అధికారుల సమక్షంలో సచివాలయ సిబ్బంది సహకారంతో నిర్వహించ బడుతుంది. తగరపువలస రెవెన్యూ గ్రామానికి సంబంధించి భూ సంబంధిత సమస్యలు, తగాదాలు, ఆక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను పరిష్కారం చేయు నిమిత్తం ఈ కార్యక్రమం జరుగుతుంది. గత ప్రభుత్వ పాలనలో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫిర్యాదులపై చర్యలు ఉండేవి కావు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి ఫిర్యాదులు స్వీకరించడం - వాటిపై చర్యలు - పరిష్కారాలపై దృష్టి సారించింది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిట్టా సురేష్ తెలియజేస్తున్నాను.

## చిత్రలేఖన పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ

నర్సీపట్నం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : ఏపీ ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ఈనెల16న నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన సదస్సులు కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్ల నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు నర్సీపట్నం మండలంలోని వేములపూడి ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు "ఇంధన పొదుపు" పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మనీషా, చైతన్య, శ్రావణ్ వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ



స్థానాలు సాధించారు. శుక్రవారం నర్సీపట్నం విద్యుత్ శాఖ ఈ ఈ వి డి వి రామకృష్ణ, డి ఈ ఈ కె.వి త్రినాధరావు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ ఈ రామకృష్ణ మాట్లాడుతూ, గత వారం రోజులుగా నిర్వహించిన ఇంధన పొదుపు వారోత్సవాలలో విద్యుత్ శక్తి పొదుపుపై అనేక అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. విద్యుత్ శక్తి మానవ జీవితంలో ఒక భాగమని , దీనిని ఆదా చేయడం ద్వారా భావితరాలకు కూడా సౌకర్యవంతమైన జీవితాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపూడి రెవెన్యూ సదస్సు విశేష స్పందన..!



నక్కపల్లి, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో తాసిల్దార్ నరసింహుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన లభించింది. ఈ మేరకు తాసిల్దార్ నరసింహుమూర్తి రెవిన్యూ సదస్సు వల్ల ఉపయోగాలు సమస్యలు పరిష్కారం ఎన్ని రోజుల్లో గా పరిష్కరిస్తారు. అనేది వివరించారు. పలువురు భూములకు సంబంధించిన సర్వే వివరాలు కావాలని ఇదే కాకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై వినతి పత్రాలు అందజేశారు. సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ, సర్వేర్ సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు తోపాటు పలువురు ఉన్నారు.

# సర్పంచ్ రెడ్డి వరహాలను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..

**శభాష్ డిపిఓ శిరీషరాణి అంటూ అభినందనలు.!**

నక్కపల్లి, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : ఉత్తమ గ్రామ పంచాయతీగా అనకాపల్లి జిల్లాలోని న్యాయం పూడి తో పాటు అనకాపల్లి మండలం తగరంపూడి పంచాయతీలకు జాతీయ అవార్డు రావడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆ సర్పంచులు రెడ్డి వరహాలతో పాటు మిగతా వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రాష్ట్రం తరఫున ఒక్క అనకాపల్లి జిల్లాకే రెండు జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు రావడం పట్ల మంత్రి అనితమ్మ పరిచయం చేసిన డిపిఓ శిరీష రాణి ఆయన శభాష్ అంటూ అభినందించారు. జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలకు రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు తీసుకున్నారంటూ హెూంమంత్రి వంగలపూడి అనితమ్మ చంద్రబాబుకు ఆ అవార్డులను పంచాయతీలు కేటాయించిన కోటి రూపాయలు నిధులను ఆయనకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం రాత్రి కలిసిన సందర్భంలో అవార్డులను చూపించారు. అవార్డులు తీసుకోవడం చాలా సంతోషకరవిషయమని అంటూ అది కూడా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని న్యాయం పూడి రావడం మంచి పరిణామం అంటూ హెూమ్ మంత్రి అనితమ్మను అభినందించారు. ఈ సంధర్భంగా కృషిచేసిన డిపిఓ శిరీష రాణి, కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవోపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నరసింహరాజుల కృషిని ఆయనకు అనితమ్మ తెలియజేశారు. సమిష్టి కృషి అనేది చాలా ముఖ్యమని ఆ విధంగా చేయడం వలన జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి సూచించినట్లు తెలిసింది.! ఈ సందర్భంగా జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా అనకాపల్లి జిల్లా నుంచి న్యాయంపూడి, తగరంపూడి లతోపాటు నక్కపల్లి మండలం డి ఎల్ పురం, అనకాపల్లి మండలం తుమ్మపాల పంచాయతీలకు నాలుగో స్థానంలో ఉత్తమ పంచాయతీలుగా ధ్రువపత్రాలు కూడా అందజేశారని, అవార్డులు పట్టికలో వీటిని కూడా చేర్చారని డిపిఓ శిరీష రాణి అవార్డులను చూపిస్తూ హెూం మంత్రి



వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి తెలియజేశారు. అనంతరం భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం 2024) పొందిన అవార్డులను షీల్డ్ గ్రామానికి కేటాయించిన నిధులను ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలసిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, గోసల శ్రీకాంత్, వంగలపూడి శ్రీను తదితరులు ఉన్నారు.

## మార్గశిరం ఎంతో ఉత్కృష్టం..

**-ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు**

నక్కపల్లి: కార్తీకం, అశ్వీయుజమాసాలకు ఎంతో విశిష్టత వుందో సనాతనమైన హిందూ ధర్మంలో కూడా మార్గశిరమాసానికి అంతటి విశిష్టత వుందని, మార్గశిరంలోనే పవిత్ర ధనుర్మాసం ప్రారంభమవుతుందని ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు చెప్పారు. శుక్రవారం ఆయన ఆలయంలో తిరుప్పావై పాశురవిన్నపం చేస్తూ, మార్గశిరమాసం విశిష్టత %×% గురించి వివరించారు. గీతలో శ్రీకృష్ణుడు మాసానాం మార్గ శీర్షిహం అని పేర్కొన్నారని చెప్పారు. రుతు వుల్లో వసంతం, మాసాల్లో మార్గశిరం కూడా శ్రీకృష్ణ స్వరూపమేనని చెప్పారు. ధనుర్మాసంలో తిరుప్పావై పాశురాలను పఠించడం, వినడం, విష్ణాలయాలు సందర్శన చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చెప్పారు. కీర్తనలతో స్వామివారిని ప్రసన్నం చేసుకోవచ్చునడానికి ధనుర్మాసం ఒక నిదర్శనమని చెప్పా రు. ఆధ్యాత్మిక భావాలు, ఆలయ దర్శనాలు, యజ్ఞయాగాదులు, దీపారాధన, అన్నదానాలు, జప, తపాల వల్ల మానవుల్లో తమో ,రజోగుణాలు తగ్గి, సత్వగుణ లక్షణాలు అలవడుతాయని చెప్పారు.





## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

శ్రీకాకుళం, డిశంబరు 20, మేజర్‌న్యూస్

ఉపాధి హామీ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గుత్తేదారులకు చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, గుత్తేదారులతో ఆయన ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉపాధి హామీ పై మంజూరు చేసిన పనులలో అవసత్వం లేకుండా సత్వరమే పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు బిల్లులు అప్ లోడ్ చేయాలని చెప్పారు. బి.టి., సి.సి. రోడ్లు, తదితర పనులు వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేసి పూర్తి చేయాలన్నారు. ప్రతీ వారానికి పనుల పురోగతిలో తేడా ఉండాలని తెలిపారు. పనులు పురోగతి పై వారం వారం సమీక్షిస్తానన్నారు. పనులు పూర్తి చేసేస్తే మరిన్ని పనులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఈఈలు ఎస్. రామకృష్ణ, సూర్య ప్రకాష్, డిఈలు, ఎఈలు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపమాక గ్రామ కంఠం సమస్యపై సీఎం చంద్రబాబుకు వినతిపత్రం

నక్కపల్లి:గత దశాబ్ద కాలం నుంచి నక్కపల్లి మండలం ఉపమాక సర్వేనెంబర్ 122 లో ఉన్న, గ్రామ కంఠం భూములు గృహాలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారు. దీనిపై శుక్రవారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడును హెూంమంత్రి నేతృత్వంలో ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ కంఠంలో పురాతనం నుంచి గృహాలు పెట్టుకుని ప్రజలు నివసిస్తున్నారని చెప్పారు. రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారని బుజ్జి చెప్పారు.

